అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పూడూర్, మే 16 : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కెరవెళ్లిలో అంబేద్కర్ విగ్రహ దాత కొల్లూరు భరత్ సహకారంతో గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేశారని కొనియాడారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, నాయకులు వెంకటయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షుడు నర్సింహలు, మైనారిటీ , యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సదస్సులతో సమస్యలు పరిష్కారం

నాగారం గ్రామంలో కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ , ఆర్డీవో వాసు చంద్ర

ధారూరు,మే 16: భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో నిర్వహించిన రైతు భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ సభల ద్వారా అర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్టు కేసుల్లో లేని భూముల సమస్యలు ఈ సదస్సుల్లో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మండల తహసీల్దార్ , ఆర్డీవో , కలెక్టర్ కార్యాలయాలకు రైతులు రాకుండా ఈ మూడు కార్యాలయాలు గ్రామాల్లోకి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రత్యక్ష మవుతున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర ధారూరు తహసీల్దార్ సాజిదాబేగం తహ సీల్దార్లు శ్రీనివాస్, దీపక్ సంసాన్ , డిప్యూటీ తహసీల్దార్లు విజయేందర్, అనిల్‌బాబు, అధికా రులు మహేశ్, ప్రకాశ్, శ్రీహరి, గోవర్ధన్, శ్వేత, ఎంపీ హనుమంతు, నరేందర్, సాయికిరణ్, మాధవ రెడ్డి, నరేశ్, జగదీశ్, రవికిషోర్, స్వప్న, శ్రీనివాస్, శివయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్తా చాటిన డీకే తండా విద్యార్థులు

ధారూరు, మే 16: సికింద్రాబాద్ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో చదువుతూ అంతరాతీయ డ్రాగన్ ఓపియన్ పోటీలో ధారూరు మండలం డీకే తండాకు చెందిన మాణిక్‌రావ్, సంతోష కుమారిల కూతురు 7వ తరగతి చదువుతున్న స్రవంతి మూడు పథకాలు సాధించింది. శుక్రవారం ధారూరు మండల పరిధిలోని డీకే తండా వాసులు స్రవంతిబాయి, దీపికలను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్ నాయక్, మాజీ సర్పంచ్ దేవుజానాయక్, రాజూ నాయక్, బాబురావ్, రాములు నాయక్, మోహన్ నాయక్, భాస్కర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-336370-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వికారాబాద్, మే 16 : కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి.రమేశ్ శుక్రవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నారాయణరెడ్డిని మరద్యాపూర్వకంగా కలిశారు. అనంతరం మొక్కను అందజేశారు.

సమస్యలు పరిష్కరించే వ్యవస్థ ఏదీ?

గ్రామ ప్రధాన వీధుల్లో పారుతున్న మురుగు నీరు

నవాబుపేట, మే16: గత బీఆర్ఎస్ ప్రభత్వ హయాంలో ప్రజలు చెప్పిన సమస్యను వెను వెంటనే తీర్చే వ్యవస్థ ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆ వ్యవస్థ కనిపించడం లేదు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో సమస్యలు కో కొల్లలు. రోడ్లపైనే చెత్తాచెదారం, మ్యాన్‌హోల్స్‌పై మూతలు లేక రోడ్డుపై మురుగు నీరు పారడం దాంతో దోమలు, ఈగలు వచ్చి అనేక రోగాలకు దారితీసే అవకాశాలు ఏర్పడుతున్నాయి. కొన్ని వార్డుల్లో అండర్ డ్రైనేజీపై ఉన్న మ్యాన్‌హోల్ పై మూతలను వేయకపోవడంతో రాత్రి పూట రోడ్డుపై నడిచే పాదాచారులు అందులో పడే ప్రమా దం కూడా ఉంది. పల్లె ప్రకృతి వనం, గ్రామ నర్సరీలతో పల్లెలో పచ్చదనం వెల్లివెరిసేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో దోమలు, ఈగలు రాకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్య మిచ్చే వారు. కాంగ్రెస్ పాలనలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం మానేశారు. ఇండ్లల్లో ఉండే తడి, పొడి చెత్తను ఇండ్ల మధ్యనే చల్లడంతో అనేక రోగాలు వ్యాప్తి చెందే వాతావరణ పరిస్థితు లకు కారణం అవుతుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని పారి శుధ్య సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో గ్రామ సమస్యలను పరి ష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా ఫలితం లేదని తెలిపారు.

రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్

మిషన్ భగీరథ నీళ్లు రావు..

మా గ్రామానికి సరిగా మిషన్ భగీరథ నీళ్లు రావు . వచ్చినా కూడా ఎప్పుడోస్తాయో తెలియని పరిస్థితి. నల్లాల బావి నుంచి నీరు పొలా ల్లో నుంచి వేసిన పైప్ లైన్ పగిలిపోయింది. చాలా నీళ్లు చేనుల్లో కి పోతున్నాయి సరిచేయండి అని గ్రామ కార్యదర్శికి గ్రామస్తులం ఎన్నోసార్లు చెప్పినా కూడా లాభం లేదు. సీసీ రోడ్లు వేసి వాటిపై నిర్మించిన మ్యాన్‌హోల్లపై మూతలు లేక ప్రమాదాలు జరుగుతు న్నాయి. సీసీ రోడ్లు వేశారు కానీ నడి రోడ్డుపై ఉన్న స్తంభాలను అలాగే ఉంచారు . రోడ్డు వేసి ఏం లాభం స్తంభాన్ని తొలగించి మరోచోట మార్చితేనే రోడ్డుపై నడవడానికి వస్తుంది కదా!

–బండారి రాములు మాజీ సర్పంచ్

చెత్తను రోడ్డుపై పోస్తున్నారు..

మా ఇంటి ముందు నుంచే డ్రైనేజీ ఉంది కానీ వాటిపై మూతలు పెట్టక దుర్గంధం వెదజల్లుతుంది. డంపింగ్ యార్డులో వేయాల్సిన తడి, పొడి చెత్తను మా ఇంటి పక్కనే ఉన్న రోడ్డుపై వేయడంతో రాత్రి పూట దోమలు, పొద్దున ఈగల సమస్యను ఎదుర్కొంటున్నాం. పంచాయతీ కార్యదర్శికి చాలా సార్లు చెప్పినా ఫలితం లేదు. మా ఇంటికి దగ్గర్లోనే రోడ్డుపై ఉన్న స్తంభానికి బల్బు పెట్టించండి సార్ అని అడిగినా వినిపించుకోవడంలేదు.

– రాజు గ్రామస్తుడు

పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీవో గ్యామ్యనాయక్

దోమ, మే 16: ప్రభుత్వ పథకాలతో పాటు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో గామ్యానాయక్ అన్నారు. దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు, ఎంజిఎన్ ఆర్ఈజీఎస్ సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు తాగు నీరు, యాక్షన్ ప్లాన్ లతో పాటుగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్లు అర్హుల సిబిల్ స్కోర్ తదితర అంశాలపై ఎంపీడీవో వారికి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

దోమ, మే 16 : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మేగ్యానాయక్ కోరారు. మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఆయన తన సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి ఐదు సంవత్సరాల వయసు నిండిన పిల్లల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టీజీఈజేఏసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

వికారాబాద్, మే 16 : వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వివిధ సంఘాలకు చెందిన అధ్యక్ష , కార్యదర్శులు హాజరై టీజీఈజేఏసీ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా శివ కుమార్ (టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు), సెక్రటరీ జనరల్‌గా జ్ఞానేశ్వర్ , అడిషనల్ సెక్రటరీ జనరల్‌గా చంద్రశేఖర్, కో చైర్మన్స్, వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సెక్రెటరీస్, సెక్రెటరీస్, కార్యవర్గ సభ్యులుగా అన్ని సంఘాలకు చెందిన సభ్యులు దాదాపు 30 సంఘాలు ఈ జేఏసీలో భాగస్వామ్యం అయ్యారు. రాష్ట్ర జేఏసీ ఎలాంటి పిలుపునిచ్చిన జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జేఏసీ తీర్మానించింది. మరికొన్ని సంఘాలు కూడా త్వరలో జేఏసీ లో భాగస్వామ్యం అవుతాయని వారు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని కమిటీ సభ్యులు సన్మానించారు.

బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశ్ బదిలీ

బషీరాబాద్, మే 16 : బషీరాబాద్ తహసీల్దార్ వై. వెంకటేశ్‌ను బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంగారెడ్డి జిల్లా నుంచి బషీరాబాద్ మండలానికి బదిలీపై వచ్చారు. గత రెండు సంవత్సరాలుగా బషీరాబాద్ తహసీల్దార్‌గా ప్రజలకు మంచి సేవలందించి, మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రిలీవ్ ఆర్డర్ రాగానే ఇక్కడి నుంచి వెళ్లనున్నారు.

జిల్లా అధికారి ఆకస్మిక పర్యటన

బంట్వారం, మే 16: జిల్లా పంచాయతీ అధికారి జయసుధ శుక్రవారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. పలు గ్రామాలను సందర్శించి పరిశీలించారు. సల్బత్తాపూర్ గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ, వర్మికంపోస్టు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పంచాయతీ కార్మికులకు పలు సూచనలు చేశారు. వర్మీకంపోస్టును తయారు చేసేలా చూడాలన్నారు. అదే విధంగా నర్సరీలలో మొక్కలను జాగ్రత్తగా పెంచుకోవాలని, ఎప్పటికప్పుడు నీళ్లు పడుతుండాలని చెప్పారు. వేసవి నేపథ్యంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా మొక్కలను పెంచాలని చెప్పారు. అదే విధంగా పంచాయతీ కార్మికులకు బూట్లు, గ్లౌజ్‌లు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే పౌష్టికాహారం పట్ల అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు 2018 యాక్ట్ పుస్తకాన్ని అందించారు. ఆమె వెంట ఎంపీడీవో రాములు, ఎంపీవో నాగరాజ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీపీవో

అదిరేటి డ్రస్సులు..మన ఘనతే

భూదాన్ పోచంపల్లి డ్రెస్సులో ప్రపంచ సుందరీమణులు మైరుతి తరం వ్యవస్థాపకురాలు ఎం .స్వాతి (ఇన్‌సెట్లో)

వికారాబాద్, మే 16: ప్రపంచ అందాల పోటీల్లో భాగంగా గురువారం భూదాన్ పోచంపల్లిలో ముద్దుగుమ్మలకు డ్రెస్సులు రూపొందించిన వారు ఎవరో కాదు వికారాబాద్ కు చెందిన మఠం వైద్యనాథ్ (సీనియర్ జర్నలిస్టు) కూతురు ఎం. స్వాతి. ఆమె ఆరేండ్ల క్రితం హైదరాబాద్‌లో మైరుతి తరం డిజైనర్ ఏర్పాటు చేసి విదేశీ వనితలకు, నటీమణులకు, ఉన్నత స్థాయి లో ఉన్న వారికి వారు సూచించిన విధంగా డ్రెస్‌లను అందజేస్తున్నారు. ఈ క్రమంలో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న 40 మంది ముద్దు గుమ్మలకు వారు కోరిన విధంగా డ్రెస్ లను రూపొందించారు. ప్రత్యేకంగా పోచంపల్లి, నారాయణపేట చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాన్ని వాడి దుస్తులు తయారు చేయడం వీరి ప్రత్యేకత. గురువారం జరిగిన కార్యక్రమంలో అందాల భామలు ఈ డ్రెస్‌లు ధరించి అలరించారు. డ్రెస్‌లు రూపొందించటంలో నెల రోజులు కష్టపడ్డారు. స్వాతితో పాటు మైరుతితరం మరో వ్యవస్థాపకులు మితుల్ నిర్వాహకులు ఎం మహేంద్ర, ఎం మానస, వారి డిజైనర్స్ మౌనిక , రమ్య ఇతర సిబ్బంది ఇందులో పాలుపంచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న భామలు వేసుకున్న డ్రెస్ లు వీక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. వారు తరం మైరుతి యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు.

నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

బషీరాబాద్, మే 16: నంబరు ప్లేట్లు లేకుండా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బషీరాబాద్ ఎస్సై పి, శంకర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు ప్రాంతాల వద్ద ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. నంబరు ప్లేట్లు లేని పలు వాహనాలను సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి నెంబర్ ప్లేట్స్ బింగించి పంపించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి సబావత్ కవిత భర్త ఎస్.పత్య వయస్సు 33సం॥లు, నివాసం 6-50, గ్రా॥ బింతగుట్టు తాండ సిద్దాపూర్, మం॥ కొత్తూర్, జిల్లా రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : - సిద్దాపూర్ గ్రామపంచాయతి, బింతగట్టు గ్రామ పరిధిలో గల గృహము నం.6-50లోగృహము యొక్క వైశాలమ్యు 166 చదరపు గజములు కలదు.

హద్దులు : - తూర్పు : సందు. పడమర : ఎస్.గోప్య భూమి. ఉత్తరము: ఎస్.గోప్య భూమి. దక్షిణము: మెయిన్‌రోడ్డు

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి జకుల లక్ష్మి భర్త జకుల కొండల్, ఇం.నెం.23-68, నేతాజినగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ :-అమన్‌గల్ గ్రామం , అమన్‌గల్ మండలం, జిల్లా రంగారెడ్డి సర్వే నం.7/ఇ, ప్లాటు నెం.53, 105.83 చదరపు గజములు ఖాళీ స్థలము పాట్లు కలదు.

హద్దులు : - ఉత్తరము : ప్లాట్ నెం.54, దక్షిణము: ప్లాట్ నెం.52, తూర్పు : ఇతరుల స్థలము, పడమర: 23 ఫీట్ల వైడ్ రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మహమ్మద్ గులాం ఫరీద్ తండ్రి మహమ్మద్ భాజా, వయస్సు 34 సం॥లు, నివాసము 7-21, షాబాద్ గ్రామము, షాబాద్ మండలము, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : -గ్రా॥ షాబాద్ , మండలము షాబాద్, జిల్లా ॥ రంగారెడ్డిలో కూలిపోయిన ఇల్లు నం.3-143, 120 చదరపు గజముల కూలిపోయిన గృహం యొక్క ఖాళీ స్థలము కలదు.

హద్దులు : - ఉత్తరము: 6 ఫీట్ల గల్లి మరియు అంజనేయులు గృహం. దక్షిణము : లంబాడి రాజు గృహము, తూర్పు : రోడ్డు, పడమర : ఎల్.చంద్రయ్య గృహము

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ పటాన్ ఇమ్రాన్ తండ్రి పటాన్ బురాన్, నివాసము ఇం.నెం. C-109, గ్రా॥ గుంజల్‌పహాడ్, మండలము జిల్లేడ్ చౌదరిగూడ, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్తి షెడ్యూల్ : -గ్రా॥ జాకారం, మం॥ జిల్లేడ్ చౌదరిగూడ, రంగారెడ్డి జిల్లాలో జాకారం గ్రామ పరిధిలో సర్వే నెం.150/U/2, 121 చదరపు గజముల ప్లాటు కలదు.

హద్దులు : - ఉత్తరము: పి. మల్లయ్య స్థలము, దక్షిణము: పి.రాములు స్థలము, తూర్పు : పి. పద్మ స్థలము, పడమర: రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

కొడంగల్, మే 16: లయన్స్ క్లబ్ ఆఫ్ కొడంగల్ నూతన కమిటీని లయన్స్ క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కే.మురారి వశిష్ట, సెక్రెటరీగా వడ్డె భీమరాజు, కోశాధికారిగా వెంకట్‌రెడ్డి, వైస్ ప్రెసిడెం ట్‌లుగా కేవీ రాజేందర్, కే దామోదర్‌రెడ్డిలు, జాయింట్ సెక్రెటరీగా రమేశ్ కాన్కుర్తిలతో పాటు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా దాసప్పయాదవ్, కే.శ్రీనివాస్ కుప్త, కాన్కుర్తి వెంకట్‌రెడ్డి, ఏ. భాస్కర్, కటకం శివకుమార్ గుప్తలు ఎన్నికయ్యారు.

సాల్వీడ్ తెలుగు ఉపాధ్యాయుడికి సాహితీ పురస్కారం

కులకచర్ల, మే 16 : మండల పరిధిలోని సాల్వీడ్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు చిగురాల్‌పల్లి ప్రసాద్ జిల్లా స్థాయి అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ వార్షికోత్సవం సందర్భంగా దివంగత శ్రీరాములు స్మారకార్థం వచన కవిత్వంలో బువ్వకుండ వచన కవిత్వానికి మొదటి బహుమతికి ఎంపికయ్యాడు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మొదటి బహుమతికింద రూ.5016ల నగదు, మెమెంటోను అనంతసాహితీ సాంస్కృతిక వేదిక సభ్యుల చేతుల మీదుగా ప్రసాద్ అందుకున్నారు.

దోమల నివారణతో డెంగీ దూరం

దోమ ప్రధాన కూడలిలో డెంగీ వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని శుక్రవారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. పరిగి, దోమ, కులకచర్ల తదితర మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలను పూర్తిస్థాయిలో నివారించడం ద్వారా డెంగీ వ్యాధి రాకుండా చూడవచ్చని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విద్యాప్రియ పేర్కొన్నారు. కార్యక్రమంలో మలేరియా అధికారి వెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కులకచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్‌గౌడ్, డాక్టర్ మాధురి తదితరులు పాల్గొన్నారు. దోమలో నిర్వహించిన కార్యక్రమంలో సీహెచ్‌వో విజయలక్ష్మి, పీహెచ్ఎన్ కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

– వికారాబాద్, న్యూస్‌నెట్‌వర్క్